క్లుప్తంగా

దంత సమస్యలపై అవగాహన

రుద్రూర్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం రుద్రూర్, భవానీపేట్ లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దంత పరీక్షలు చేసి టూత్ పేస్టులు అందజేశారు. జాగ్రత్తల గురించి వైద్యుడు అబ్దుల్ రజాక్ అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు కేవీ మోహన్, రవీంద్రబాబు, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు

వర్ని ఏఎంసీ చైర్మన్‌గా సురేష్



వర్ని: వర్ని ఏఎంసీ చైర్మన్‌గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబాను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యక్షులుగా మోస్రా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తిమీర్‌కార్ లక్ష్మణ్, సభ్యులుగా నిమ్మలపూడి పుల్లాజీ, మెగావత్ సంతోష్, గొరారం రమేష్ గౌడ్, షేక్ అహ్మద్, వేములపల్లి సుధాకర్ రావు, షేక్ మహబూబ్, పార్వతి ప్రవీణ్, బట్టు నాగయ్య, నర్సడిగళ్ల లావణ్య, వంగా సాయగౌడ్, తాళ్లూరి మహేష్, ఓరిక గంగాధర్‌లను నియమించింది.

పాఠశాలకు కుర్చీల వితరణ

బాల్కొండ: కిసాన్‌నగర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి రామకృష్ణ పాఠశాలకు 20 కుర్చీలను అందజేశారు. చదువుకున్న పాఠశాల కోసం తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో వితరణ చేసినట్లు రామకృష్ణ తెలిపారు. ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. హెచ్ఎం రాజేంద్ర కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు..

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు అదే పాఠశాలలో చదువుతున్న అశ్విత తండ్రి రాజేందర్ 500 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను అందజేశారు. పాఠశాల ప్రత్యేకాధికారిణి వినోద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ అవసరమే

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని పట్టణ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం చలం అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(రాంమందిర్) విద్యార్థులు ఇటీవల జరిగిన ఆర్మూర్ అర్బన్, మండల అంతర పాఠశాల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన బహుమతులతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వ్యాయామ పాధ్యాయులు గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలు వీడాలి

నవీపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని జేవీవీ ఆధ్వర్యంలో సోమవారం మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతిలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని జేవీవీ జిల్లా అధ్యక్షుడు, రిటైర్డ్ హెచ్ఎం విజయానందరావ్ ఉపాధ్యాయులకు సూచించారు. జేవీవీ జిల్లా నాయకులు రాజశేఖర్, జనచైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంజీవ్ పాల్గొన్నారు.

నాలుగు కాళ్ల కోడిపిల్ల



నవీపేట: యంచ గ్రామంలో వంజరి సాయిబాబకు చెందిన కోడిపెట్టకు సోమవారం నాలుగు కాళ్ల కోడిపిల్ల జన్మనిచ్చింది. ఏడు కోడిపిల్లలకు జన్మనివ్వగా ఆరు కోడిపిల్లలు మామూలుగా పుట్టాయి. ఒకటి మాత్రం నాలుగు కాళ్లతో జన్మించింది. ఈ వింత దృశ్యాన్ని గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.

పీడీఎస్‌యూది త్యాగాల చరిత్ర

- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేతలు ప్రభాకర్, దేవరాం
- ఆర్మూర్‌లో పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ ర్యాలీకి భారీగా తరలివచ్చిన విద్యార్థులు



ఆర్మూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

ఆర్మూర్: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు చేసిన ఘన చరిత్ర పీడీఎస్‌యూకే సొంతని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.ప్రభాకర్, నాయకుడు దేవరాం పేర్కొన్నారు. 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలో పీడీఎస్‌యూ కార్యకర్తలనుద్దేశించి వారు మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డితో విద్యార్థి ఉద్యమం మొదలైందన్నారు. విద్యార్థినులపైన జరుగుతున్న ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసి పీడీఎస్‌యూను స్థాపించారని గుర్తు చేశారు. పీడీఎస్‌యూ నేతల ఉద్యమాలు, త్యాగాల ఫలితంగా విద్యార్థుల సమస్యలు పరిష్కార దిశగా సాగాయన్నారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ.. 50 వసంతాల స్వర్ణోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీలో సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. జార్జిరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ , ఏరియా ప్రధాన కార్యదర్శి నిఖిల్, నాయకులు మమత, సిద్ధార్థ, నితిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ సభ పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్: పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం పట్టణ కేంద్రంలో ప్రజా సంఘాల ప్రతినిధులు ఆవిష్కరించారు.



వరి సంరక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏఈవో సాయిచరణ్

బోధన్‌రూరల్: వరిపంట సంరక్షణపై ఏఈవో సాయిచరణ్ సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. బోధన్ మండలంలోని పెంటాఖుర్దు క్యాంప్, సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లి, సాలంపాడ్ క్యాంప్ గ్రామాల్లో వరి పొలాలను ఆయన సందర్శించారు. సుడిదోమ, ఎండు తెగులు, బ్యాక్టీరియాల నివారణ కోసం వాడాల్సిన మందులపై సూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుడిదోమ నివారణకు డైనోటిఫ్యూరన్ 80గ్రాములు లేక పైమెట్రోజైన్ 120 గ్రాములు లేక ట్రైఫ్లుమీజోపైరిమ్ 94గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. బ్యాక్టీరియా, ఎండు తెగులు నివారణకు ప్లాంటామైసిన్ 80 గ్రాములు లేక అగ్రిమైసిన్ 80గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేయాలని తెలిపారు. బోధ న్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, రైతు లు రాజా, వేంకటేశ్వర రావు, శ్రీకాంత్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త



అవగాహన కల్పిస్తున్న అధికారి రమేశ్

ఆర్మూర్‌టౌన్: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో అర్బన్‌హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉంటే దోమలు వృద్ధి చెంది మలేరియా, ఫైలేరియా, డెంగీ వంటి వ్యాధులు వస్తాయన్నారు. అలాగే ఫ్రైడే డ్రైడేని ప్రజలు కచ్చితంగా పాటించాలని కోరారు. సబ్ యూనిట్ అధికారి సాయి, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, బట్టు విజయ, స్వాతి ఆశాలు పాల్గొన్నారు.

పెర్కిట్ పరిధిలో..

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ గిరిబాబు పాల్గొని మాట్లాడారు. ఇంటితో పాటు పరిసరాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, ప్రదీప్ జగ్జీవన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్మల్ గ్రామంలో..

నందిపేట్(ఆర్మూర్): వెల్మల్ గ్రామంలో నందిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. వెల్మల్ గ్రామానికి చెందిన అహ్మది బేగం అనే బాలికకు డెంగీ సోకడంతో ఇంటింటి సర్వే నిర్వహించి గుంతలున్న చోట ఆయిల్ బాల్స్ వేయించారు. అనంతనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వైద్యాధికారి ప్రవీణ్, స్వామి సులోచన, సీహెచ్‌వో దేవన్న, పీహెచ్ఎన్ పద్మావతి, సూపర్‌వైజర్ సురేందర్, హెచ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలు జరుపుతున్న మాక్లూర్ కాంగ్రెస్ నాయకులు

మాక్లూర్: కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవిప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వల్లభాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు బి.దయాకర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాక్లూర్ సొసైటీ చైర్మన్ బూరోళ్ల అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌రావు, నాయకులు రాజేశ్వర్, రాజు, పీర్‌సింగ్, ఎం సత్యనారాయణ, దారం ప్రవీణ్, చిన్‌రెడ్డి, నర్సయ్య, జైల్‌సింగ్, శిలారి సుధాకర్, వినోద్, చిరంజీవి, ఇంద్రకరణ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పూజలు

నందిపేట్(ఆర్మూర్): వినయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని నందిగుడి ఆలయంలో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పూజలు చేయించారు. మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, పెంట ఇంద్రుడు, పిప్పెర సాయరెడ్డి, వైఎస్ గంగాధర్, దూద వెంకటేష్, సిలిండర్ లింగం, దమ్మాయి శ్రీను, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

వినయ్‌రెడ్డిని కలిసిన సొసైటీ చైర్మన్

డొంకేశ్వర్(ఆర్మూర్): వినయ్ రెడ్డిని డొంకేశ్వర్ సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్ఛం అందజేసి మిఠాయిలు తినిపించారు.

ఆలూర్‌లో..

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో సోమవారం వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు ములాకిడి శ్రీనివాస్ రెడ్డి, మల్లా రెడ్డి, ఉదయ్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యా బోధన ప్రమాణాల పెంపుపై శిక్షణ

డొంకేశ్వర్(ఆర్మూర్): విద్యా బోధన ప్రమాణాల పెంపుపై డొంకేశ్వర్, మాక్లూర్, నందిపేట్ మండలాల తెలుగు పండితులకు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు టీకుర్ల సాయిలు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు చదవడం, రాయడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి వాటిని ఏ విధంగా మెరుగుపర్చుకోవచ్చో వివరించారు. హెచ్ఎం సురేశ్ కుమార్, ఉపా ధ్యాయులు నాగరాజు, లావణ్య, గంగాధర్, సుధీర్, సంజీవ్, తదితరులున్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని శివాజీ చౌక్ (గోల్ బంగ్లా) వద్ద బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, పట్టణ సభ్యత్వ నమోదు సహ కన్వీనర్ మిర్యాల్‌కర్ కిరణ్ కుమార్, నాయకులు దోండి ప్రకాష్, బాసెట్టి రాజ్ కుమార్, పీర్ సింగ్, మందుల పోశెట్టి పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఏఎంసీ పాలకవర్గం



బోధన్: నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా, పూలబొకేతో సన్మానించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ అంకు సంధ్య, వైస్ చైర్మన్ చీల శంకర్, డైరెక్టర్లు వసంత్ రెడ్డి, ఎంబెల్లి గంగారాం, రవిదాస్, వెంకటేశ్వర్‌రావు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పంటల పరిశీలన

నవీపేట: జన్నేపల్లి, సిరన్‌పల్లి గ్రామాల శివారులోని వరి పంటను ఏవో నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏఈవో రాజహంస, రైతులు పాల్గొన్నారు.

నందిపేటలో బస్‌డిపో ఏర్పాటు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో బస్‌డిపోను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. 25 ఏళ్ల క్రితం ఉమ్మడి నందిపేట మండలంలోని ప్రజలు చందాలు పోగుచేసి డిపో స్థలాన్ని కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు బస్‌డిపోను ఏర్పాటు చేయకుండా స్థలాన్ని వృథాగా ఉంచుతున్నారని, ఇప్పటికైనా డిపోను ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు కె.గంగాధర్, దేవన్న, మల్లయ్య, రాజలింగం, ఆనంతరావు, జువ్వన్న పాల్గొన్నారు.

లిల్లిపుట్ స్కూల్‌కు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాల రాష్ట్ర స్థాయిలో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వారు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బోధన అందిస్తున్న పాఠశాలను ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని విశ్వ విద్యాలయంలో ఆదివారం రాత్రి నిర్వహించిన అవార్డుల మహోత్సవంలో పాఠశాల కరస్పాండెంట్ రాజులదేవి రామకృష్ణకు జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.అవార్డు రావడంతో రామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు.

రుణమాఫీపై కాలయాపన



మాట్లాడుతున్న సొసైటీ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్

కమ్మర్‌పల్లి: రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని చౌట్‌పల్లి సొసైటీ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం హాసాకొత్తూర్‌లో రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. రుణమాఫీ రాని రైతుల వివరాలు సేకరించి రెండు వారాలు అవుతున్నా ఇప్పటికీ రుణమాఫీ ప్రస్తావనే లేకుండా పోయిందని మండిపడ్డారు. రూ.7500 రైతు భరోసా, రూ.500 వరికి బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాజీ ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన వేల్పూర్ ఏఎంసీ చైర్మన్



బాల్కొండ: డైరెక్టర్లతో కలిసి వేల్పూర్ ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిశారు. పీసీసీ అధ్యక్షుడిని సన్మానించారు. రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్‌గౌడ్, డీసీసీ డెలిగేట్‌లు చందా రవి పాల్గొన్నారు.

వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి



బోధన్: వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వీఆర్ఏ వారసుల సంఘం డివిజన్ అధ్యక్షుడు కరుణాకర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలో డివిజన్ స్థాయి సంఘ సభ్యుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 400 మంది వరకు 61 ఏళ్ల పైబడిన వీఆర్ఏలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వీఆర్ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే మరోసారి ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. మండలాల ప్రతినిధులు రత్నాకర్, రాజు, శివ, మన్సూర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలి



బోధన్: నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్(ఎన్డీఎస్ఎల్) కార్మికుల లేఆఫ్ నాటి నుంచి 9 ఏళ్ల బకాయి వేతనాలు వెంటనే చెల్లించి ఆదుకోవాలని కార్మిక నాయకుడు నాగేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఎన్డీఎస్ఎల్ ప్రధాన గేట్ ఎదుట కార్మికులు సమావేశమై తమ సమస్యలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు మాట్లాడుతూ.. నెలసరి వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని, త్వరగా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు.

సంక్షిప్తం

తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరించే వాహనాలకు అందించాలని సానిటరీ ఎస్సై గజానాంద్ కోరారు. ఆర్మూర్ పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యాక్రమంలో భాగంగా పలువార్డుల్లో, పాఠశాలల్లో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు పోతంగల్‌లో ఇసుక డంప్ వేలం

రుద్రూర్: పోతంగల్ మండలం శేషాద్రి ఫారం నుంచి సుంకిని వెళ్లే దారిలో సీజ్ చేసిన ఇసుక డంపును మంగళవారం వేలం వేస్తున్నట్టు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు తహసీల్ కార్యాలయంలో వేలం ఉంటుందని, రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

‘మహాలక్ష్మి’ రాయితీ పత్రాల అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజూరు పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు మల్లారెడ్డి, ములాకిడి శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీపై హెచ్ఎంలకు అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎమ్మార్సీ కార్యాలయంలో ఫిజియోథెరపి ద్వారా నయం చేసుకునే విధానాలపై సోమవారం నిమ్స్ ఆస్పత్రి ఫిజియోథెరపిస్టులు మహేష్ కుమార్, వెంకటరమణలు అవగాహన కల్పించారు. ఎంఈవో పింజ రాజ గంగారం, కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీ నర్సయ్య, హెచ్ఎంలు శ్రీనివాస్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ డీఈ గంగారాం తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు చేతి పంపుల నిర్వహణ, రిపేర్లు చేయించుకునే పద్ధతులు, చేతి పంపులో తలెత్తు తున్న సమస్యలు, పరిష్కారం తదితర అంశాలపై వివరించారు. మండల ప్రత్యేక అధికారి జగన్నాథ చారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ రాకేష్, ఎంపీవో లక్ష్మీప్రసాద్, ఏఈ ప్రమోద్ పాల్గొన్నారు.

కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో..

రుద్రూర్: కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను అధిగమించడానికి శిక్షణ ఇచ్చారు. ఆర్‌డబ్ల్యూస్ డీఈ మున్నీ, మండల పంచాయతీ అధికారి చందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వరికి మద్దతు ధర చెల్లించాలి

ఎడపల్లి(బోధన్): వరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర రూ.3500 చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) బోధన్ డివిజన్ నాయకులు గుమ్మల గంగాధర్ కోరారు. సోమవారం ఎడపల్లి తహసీల్ ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నేతలు మల్లేశ్, సుదర్శన్, హన్మండ్లు, రవి, వైద్యనాథ్‌లున్నారు.

మార్చ్‌పాస్ట్‌లో కల్లెడి విద్యార్థుల ప్రతిభ

మాక్లూర్: జిల్లా స్థాయిలో జరిగిన డీఎస్ మెమోరియల్ మార్చ్‌పాస్ట్ పోటీల్లో కల్లెడి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి అందుకున్నారు. విద్యార్థులను సోమవారం కల్లెడి ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ అభినందించారు.

జూడో పోటీల్లో నందిపేట విద్యార్థులు..

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని నియోలిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు నిజామాబాద్ కామారెడ్డి సంయుక్త జిల్లా(ఎస్‌జీఎఫ్) జూడో పోటీల్లో ప్రతిభ చూపారు. అండర్-16 విభాగంలో సిద్దు నాయక్ బంగారు పతకం సాధించగా, ప్రణీత్, మహేందర్‌లు వెండి పతకాలను సాధించారు. కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవికిరణ్ అభినందించారు.

క్రీడాకారులకు అభినందనలు

నవీపేట: మండలంలో ఇటీవల జరిగిన మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాళేశ్వర్ ఉన్నత పాఠశాల విద్యార్థులను వీడీసీ ఆధ్వర్యంలో సోమవారం అభినందించారు. పీఈటీ సంతోష్‌ను శాలువా, మెమెంటోలతో సన్మానించారు. బినోల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మాండ్లు, మాజీ సర్పంచ్ ద్యాగసరిన్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, హెచ్ఎం శ్రీదీప్, వీడీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం తప్పనిసరి

రుద్రూర్: కౌమార బాలికలు, గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని బోధన్ సీడీపీవో జానకమ్మ సూచించారు. పోతంగల్‌లో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుమలత, మణి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అశోక్‌నగర్-2, కాశిహనుమాన్-1 అంగన్‌వాడి కేంద్రాల్లో సూపర్‌వైజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. పోషక విలువలు లభించే ఆహారం గురించి వరించారు. అన్నప్రాశన కార్యక్రమం చేపట్టారు. అంగన్‌వాడి టీచర్లు సుజాత, ప్రతిభ పాల్గొన్నారు.

SUMMONS FOR SETTLEMENT OF ISSUES IN THE COURT OF JT. CIVIL JUDGE JUNIOR DIVISION, DEGLOOR
(Order 05 Rule 20 of CPC)
Regular Civil Suit No. 615/2021
Manikrao Vs Shrinivasrao

To, Exh.15
Shrinivasrao S/o. Venkateshwarlu Raipati,
Age-57 years, Occu - Agri.
R/o. Achanpalli, Mandal - Bodhan, Dist. Nizamabad (TS)

Whereas Manikrao S/o. Haibatrao Deshmukh, age 80 years, Occu- Agri, R/o. Tamloor, Tq. Degloor, Dist. Nanded (MH) has instituted a suit against you for you are hereby summoned to appear in this Court in person, or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on **22nd the day of November - 2024 at 11.00 O'clock** in the forenoon, to answer the claim: (and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence or claim for set-off or counter-claim, and where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defence or claim for set-off or counter-claim, you shall enter such documents in a list to be annexed to the written statement)

Take Notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

Given under my hand and the seal of the court, This 21st day of September, 2024.

By order
Asst. Supdt. Civil Judge Jr. Div.Degloor & J.M.F.C. Degloor Dist. Nanded

SUMMONS FOR SETTLEMENT OF ISSUES IN THE COURT OF JT. CIVIL JUDGE JUNIOR DIVISION, DEGLOOR
(Order 05 Rule 20 of CPC)
Regular Civil Suit No. 617/2021
Manikrao Vs Shrinivasrao

To, Exh.19
Shrinivasrao S/o. Venkateshwarlu Raipati,
Age-57 years, Occu - Agri.
R/o. Achanpalli, Mandal - Bodhan, Dist. Nizamabad (TS)

Whereas Manikrao S/o. Haibatrao Deshmukh, age 80 years, Occu- Agri, R/o. Tamloor, Tq. Degloor, Dist. Nanded (MH) has instituted a suit against you for you are hereby summoned to appear in this Court in person, or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on **21st the day of November - 2024 at 11.00 O'clock** in the forenoon, to answer the claim: (and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence or claim for set-off or counter-claim, and where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defence or claim for set-off or counter-claim, you shall enter such documents in a list to be annexed to the written statement)

Take Notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

Given under my hand and the seal of the court, This 12th day of September, 2024.

By order
Asst. Supdt. Civil Judge Jr. Div.Degloor & J.M.F.C. Degloor Dist. Nanded

SUMMONS FOR SETTLEMENT OF ISSUES IN THE COURT OF JT.CIVIL JUDGE JUNIOR DIVISION DEGLOOR
(Order 05 Rule 20 of CPC)
Regular Civil Suit No. 687/2021
Manikrao Vs Shrinivasrao

To, Exh.20
Shrinivasrao S/o. Venkateshwarlu Raipati,
Age-57 years, Occu - Agri.
R/o. Achanpalli, Mandal - Bodhan, Dist. Nizamabad (TS)

Whereas Manikrao S/o. Haibatrao Deshmukh, age 80 years, Occu- Agri, R/o. Tamloor, Tq. Degloor, Dist. Nanded (MH) has instituted a suit against you for you are hereby summoned to appear in this Court in person, or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on **19th the day of November - 2024 at 11.00 O'clock** in the forenoon, to answer the claim: (and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence or claim for set-off or counter-claim, and where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defence or claim for set-off or counter-claim, you shall enter such documents in a list to be annexed to the written statement)

Take Notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

Given under my hand and the seal of the court, This 21st day of September, 2024.

By order
Asst. Supdt. Civil Judge Jr. Div.Degloor & J.M.F.C. Degloor Dist. Nanded